నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- ధాన్యం తూకంలో తీవ్ర జాప్యం
- కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం రాశులు
- వాతావరణ మార్పులతో ఆందోళన చెందుతున్న అన్నదాతలు



చౌటుప్పల్ రూరల్ : నేలపట్ల కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాశులు



ఆత్మకూరు(ఎం): పల్లెర్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాశులు

చౌటుప్పల్ రూరల్ : ధాన్యం కొనుగోళ్లు నత్తనడకనా సాగుతున్నాయి. దీంతో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు అరిగోస పడుతున్నారు. మండలంలో 17 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేలపట్ల, చిన్నకొండూరు, ఎనగంటితండా, దండుమల్కాపురం, అంకిరెడ్డిగూడెం, ఎస్.లింగోటం, జైకేసారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయి. ఆయా కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యం పదిహేను రోజులకు గాని కాంటా కావడం లేదు. 17శాతం తేమ కంటే తక్కువనే ఉన్నా ఏదో ఒక వంక పెడుతూ ధాన్యాన్ని కాంటా వేయడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. దీనికి తోడు లోడ్ చేసిన లారీలను మిల్లర్లు దిగుమతి చేసుకోకపోడంతో జాప్యం చేస్తుడడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 85,144క్వింటాళ్లు ధాన్యం కొనుగోలు చేయగా ఇంకా 2,37,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంది. ఏఎంసి ఆధ్వర్యంలో 13,016 క్వింటాళ్లు ధాన్యం కొనుగోలు చేయగా ఇంకా 20వేల క్వింటాళ్ల కొనుగోలు చేయాల్సి ఉంది. ఐకేపీ ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాల్లో 13,120క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా ఇంకా సుమారు 20వేల క్వింటాళ్ల కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోయింది. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

నిలిచిన ధాన్యం కొనుగోలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పదిహేను రోజులు ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు 35 మంది రైతుల నుంచి 25వేల బ్యాగులు కాంటా వేసి ఎగుమతి చేశారు. ఇంకా కేంద్రంలో 28వేలకు పైన బ్యాగుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. లారీల కొరత కారణంగా పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రంలో కాంటాలు కావడం లేదు. ఇది ఇలా ఉండగా కొనుగోలు చేసి లారీలో లోడైన ధాన్యానికి రైతుల నుంచి బస్తాకు రూ. 3లు చొప్పు వెయింటింగ్ చార్జీ వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై తహసీల్దార్ వి. లావణ్యను వివరణ కోరగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలను పంపించి ధాన్యం కాంటాలను ప్రారంభించేందుకు చర్య తీసుకుంటామన్నారు. లారీల యజమానులు వెయింటింగ్ చార్జీ అడిగినట్లయితే రైతులు ఎవరూ డబ్బులు ఇవ్వొద్దని తెలిపారు.

నెల రోజులైంది



కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి నెల రోజులైంది. ఇంకా సరియల్ రాలేదని కాంటా వేయడం లేదు. ఈదురు గాలులతో కూడిన వర్షాలతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాం.

– ఎలకరాజు యాదగిరి, రైతు, చిన్నకొండూర్

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి 25 రోజులు అవుతుంది. ఇప్పటికీ తూకం వేయలేదు. హమాలీలు రాలేదని ఒక రోజు, లారీలు దిగుమతి కాలేదని మరోక రోజు చెబుతూ ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతున్నాం.

– సప్పిడి బుచ్చిరెడ్డి, రైతు, పంతంగి

ఇబ్బందులు పడుతున్నాం



ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చి ఇరవై రోజులైంది. ఇంకా ధాన్యం కాంటా కావడం లేదు. లారీల యజమానులు బస్తాకు రూ. 3లు వెయిటింగ్ చార్జీ అడుగుతున్నారు. కొనుగోలు కేంద్రంలో కాంటాలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– వంటిపెంటి మానస, పల్లెర్ల, ఆత్మకూరు(ఎం)

క్లుప్తంగా

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనర్సింహా రెడ్డి

భువనగిరి: మండలంలోని చందుపట్ల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ షేక్ ఫరీద్ అహ్మద్, సీఈవో నల్లమాస రాములు, నవీన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

15నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

మోత్కూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15 నుంచి 31 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థుల కోసం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నటట్లు ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. చెస్, క్యారమ్స్, యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్ బేసిక్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, చల్లూరు, రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 15వ తేదీ నుంచి వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి చందా రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తి గల విద్యార్థులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.

నేడు చెక్కుల పంపిణీ

వలిగొండ : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

తుర్కపల్లి : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నలక్ష్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ ఐ జాహంగీర్, పంచాయతీ కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

ఆలేరు: మండల పరిధిలోని శారాజీపేట, రాఘవాపూర్, కొల్లూరు, గొలనుకొండ గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గురువారం తహసీల్దార్ అంజిరెడ్డి కలిశారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడి పలు వివరాలు సేకరించారు. ఆన్‌లైన్‌లో ఆటోమేటిక్‌గా గుర్తించిన అంశాలకు.. వాస్తవ పరిస్థితుల్లో వ్యత్యాసాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా నర్సింహ



చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని షాదీఖానా భవనంలో గురువారం మాల మహానాడు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన జువ్వి నర్సింహ, ఉపాధ్యక్షులుగా జువ్వి రఘుపతి, సరిపల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నర్సింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దొడి యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మండారి మార్క్ ఎన్నికయ్యారు.

విద్యార్థులకు సన్మానం

చౌటుప్పల్ : పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన తంగడపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలోని ఆర్‌యూబీ బ్రిడ్జి పనులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌యూబీ బ్రిడ్జి పనులు బీఆర్ఎస్ హయాంలోనే ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం ఉన్నతాధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేసి, పూర్తి చేసే పనుల్లో ఉన్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారన్నారు.

ఏపీ పోలీసుల తీరుపై జర్నలిస్టుల నిరసన



నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

మోత్కూరు : సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై దాడిచేసిన పోలీసుల తీరును నిరసిస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి జహంగీర్ మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎడిటర్‌పై దాడి చేయడం పత్రికా స్వేచ్ఛపై దాడియేమనన్నారు. ప్రభుత్వ లోపాలను, అవినీతి, అక్రమాలను ఎత్తి చూపుతున్నందుకే ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వాలు దాడులకు పాల్పడడం పాలకుల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఎడిటర్, జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డికి ఏపీ పోలీసులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు సాక్షి జర్నలిస్టులు రేగోటి పాండురంగం, అట్ల మల్లారెడ్డి, దాసరి బాలకృష్ణ, టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు దబ్బెటి సోంబాబు, మండల శాఖ అధ్యక్షులు ఆకవరం శ్రీనివాసాచారి, మాశెట్టి వెంకన్న, జర్నలిస్టులు పోచం కన్నయ్య, వారాల నరేష్, దబ్బెటి రమేష్, బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, షాకీర్ పాల్గొన్నారు.

సన్న ధాన్యం కొనుగోలు చేయాలి

గుండాల : సన్న ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు దంపతులు మద్దెపురం రాజు, రేణుకలు గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిరసన తెలిపారు. ధాన్యం తీసుకొచ్చి 20 రోజులవుతున్నా ధాన్యం కాంటా వేయడం లేదని వాపోయారు. లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.5 చొప్పున ఇవ్వాలని వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్లానగర్‌లో గురువారం పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణురెడ్డి, పీఏసీఎస్ మాజీచైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజమల్లేశ్, కొండమడుగు రాజు, బండారు ప్రకాశ్‌రెడ్డి, ఎల్లస్వామి, నక్కల రాజిరెడ్డి, రోశయ్య, రామేశ్వర్, చంద్రమౌళి, పోషయ్య, అశోక్, జంగారెడ్డి, శ్రీకాంత్, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, సైదిరెడ్డి, నర్సిరెడ్డి పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత



బొడ్రాయివద్ద పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని సర్నేనిగూడెం గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి పార్టీ నాయకులు పోచబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, సాల్వేరు అశోక్, ఎస్‌కే చాంద్, వేమవరపు సుధీర్‌బాబు, బద్దుల రమేష్, బత్తుల వెంకటేష్, ధర్నె భాస్కర్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఈసం ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'భూ భారతి'ని సద్వినియోగం చేసుకోవాలి



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం): 'భూ భారతి' ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగరాజుపల్లి, కాల్వపల్లిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాటట్లాడారు. భూ భారతితో భూ సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ వి. లావణ్య, వలిగొండ తహసీల్దార్ శ్రీనువాసరెడ్డి, డీటీ షఫీయోద్దీన్, ఆర్ఐ వై. మల్లిఖార్జున రావు, పాండు, సర్వేయర్ స్వప్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మండలంలోని లింగరాజుపల్లిలో పీఏసీఎస్ ఆత్మకూరు(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. లారీలు రాక పోవడంతో కాంటా ఆలస్యం అవుతుందని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఆయన సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ వి. లావణ్య, ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న రవికుమార్

భువనగిరి: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తూటుపల్లి రవికుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సంఘటన– సంరచనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం కోసం బూత్‌కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మండల కమిటీలో ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పించాలన్నారు. మండల స్థాయిలో వేసే కమిటీల్లో మహిళలకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్నం శ్రీనివాస్, అచ్చయ్య, యాదిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రత్నపురం బాలరాం, చీరిక సురేష్‌రెడ్డి, మహేశ్వరీ, రమేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

తుర్కపల్లి : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సీఐ శంకర్ గౌడ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కార్యక్రమంలో ఎస్సై తక్యూద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్‌కుమార్, రవి నాయక్,శివకుమార్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కట్ట బాల్‌రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు గురువారం చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట నర్సింహారెడ్డి, మాలతి, అంబటి ఉపేంద్రమ్మ, రవిందర్ రెడ్డి, కట్ట పుష్పమ్మ , గుత్తా శాంతమ్మ, గుత్తా శివమణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ పెచ్చులూడి పడి ఆరుగురికి గాయాలు

బీబీనగర్: మండలంలోన అన్నంపట్ల గ్రామంలో ఓ ఇంటి స్లాబ్ పైకప్పు పెచ్చులూడి కింద పడడంతో ఇంట్లో ఉన్న ఆరుగురికి గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నంపట్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు పర్రె బొందమ్మ ఇంటి పైభాగంలోని స్లాబ్ ఇటీవల కురిసిన వర్షానికి కుంగిపోయింది. దీంతో గురువారం ఇంట్లో కుటుంబ సభ్యులు ఉన్న సమయంలో స్లాబ్ పెచ్చులూడి కింద పడడంతో కుటుంబ సభ్యుల మీద పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

గుండాల : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని రామారం గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన వట్టిపల్లి యాదయ్య గుండాల నుంచి రామారం వెళ్తున్నాడు. మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన కేమిడి సురేష్ తన అన్న కొడుకు ప్రశాంత్‌ను తీసుకొని గుండాలకు వెళ్తున్నాడు. రామారం సమీపంలో ఎదురెదురుగా ఢీకొట్టుకోవడంతో ఇద్దరికి గాయాలైనట్లు తెలిపారు. యాదయ్యను 108 వాహనంలో ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించగా సురేష్‌ను మోత్కూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని స్థానిక ఎస్ఐ జి.సైదులు పరిశీలించారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమ నర్సింహా రెడ్డి మృతి



నర్సింహా రెడ్డి (ఫైల్)

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పునూతల సోమ నర్సింహా రెడ్డి (75) అనారోగ్యంతో గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి సంతాపం తెలిపారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): మండలంలోని పుల్లాయిగూడెంలో శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, శివలింగ, ఆదిత్యాది నవగ్రహ, ఆంజనేయ స్వామి సహిత ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్రుల స్వామి వారి శాంతి కల్యాణం జరిపించారు. సాయంత్రం స్వామి వారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. వేడుకలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెసరు గిరిజాగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు తడిసిన మల్లారెడ్డి, పెసరు శంకర్‌రెడ్డి, మాలి శంకర్‌రెడ్డి, పుట్ట నర్సిరెడ్డి, మాద భూపాల్, బండారు సత్యనారాయణరెడ్డి, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ రూరల్: సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత,డాక్టర్ వాణిశ్రీ లు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు,హర్టికల్చర్ ఆఫీసర్ కవిత, ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్,సప్పిడి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి

వలిగొండ : ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండలంలోని టేకులసోమారంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. కూలీలకు ప్రభుత్వం కనీస సౌకర్యాలైన మంచినీరు, నీడకు టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఈ నెల 20 న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగురి నగేష్, చేగురి మారయ్య, రవి, రాం చంద్రర్, యాదయ్య, భారతమ్మ, రత్నమ్మ, లలిత, పద్మ, ఎల్లమ్మ, పోచమ్మ, సాలమ్మ, లావణ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



భువనగిరి : సివిల్ సప్లయ్ డీఎంకు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఎండీ ఇమ్రాన్

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యుడు మంచాల మధు, నాయకులు దుబ్బాక జగన్, కవిత, మల్లయ్య, అనుసూయ, బస్వయ్య, కృష్ణారెడ్డి, రజనీకాంత్, బాలయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటులో విఫలం

భువనగిరి : హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసును సివిల్ సప్లయ్ డీఎం హరికృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ముదిగొండ బస్వయ్య, కొండమడుగు జహంగీర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి



పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ పూజారి చలివేదుల రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్, సంఘం నాయకులు బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సయ్య, నాల్ల శేఖర్, నంగునూరి రాజు, సోమయ్య, పెద్ది సంతోష్, బెజుగం శ్రీనివాస్, మహిళలు, భక్తులు బల్ల దామోదర్, శేఖర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మోత్కూరు : మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బద్దం నాగార్జునరెడ్డి, సమ్మయ్య, ఎర్రవెల్లి యాదయ్య, తొంట యాదగిరి, కస్తూరి వీరస్వామి, బండారు వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, అంబటి సోమన్న, చిరుమర్తి యాదయ్య, రమేష్, గుండ రాములు, బీసు నర్సయ్య, బర్రె కిష్టయ్య, బర్రె వెంకన్న, నర్సిరెడ్డి, మోతె విజయ్‌రెడ్డి, ముత్యాలు, అనూప్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన కేసిరెడ్డి అరుణకు మంజూరైన రూ.40 వేల ఎల్ఓసీ చెక్కును గురువారం బాధితులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కేసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నీరజ, పులిపలుపుల రాములు, ఎస్ కే రసూల్, ఆకుల మల్లేశం, ఏర్పుల వెంకటేశం పాల్గొన్నారు.


ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరి : అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం డీఈఓ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు. అనుమతి లేకుండా నిర్వహించే విద్యా సంస్థలో పిల్లలను చేర్చుకోవద్దని కోరారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, భవానీ శంకర్, వంశీ పాల్గొన్నారు.

స్వర్ణగిరీశుడికి తిరుపావడ సేవ



తిరుపావడ సేవ అలంకారంలో స్వామివారు

భువనగిరి: పట్టణ పరిధిలోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి తిరుపావ్వడ సేవ నేత్రపర్వంగా చేపట్టారు. అంతకుముందు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నిత్యకల్యాణం నిర్వహించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవతో పాటు సహస్ర దీపాలంకరణ వేడుక నిర్వహించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మోత్కూరు : మున్సిపాలిటీకి చెందిన వాటర్ నరేష్ ఇటీవల తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గురువారం బాధితుడికి ప్రొబెషనరీ ఎస్ఐ నోయల్ రాజ్ అందజేశారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

భువనగిరి : సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న హన్మాపురం గ్రామ పరిధిలోని వైదిక వానప్రస్థ అశ్రమంలో సామూహిక పౌర్ణమి యజ్ఞనాల(అగ్నిమేశా)ను నిర్వహించనున్నట్లు తెలిపారు. యజ్ఞనాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఆయన వెంట మాజీ డీఎస్పీ నళిని పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం

రాజాపేట : ట్రాక్టర్‌పై తరలిస్తున్న పశుగ్రాసం విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైన సంఘటన మండలంలోని బొందుగుల శివారులో గురువారం చోటు చేసుకుంది. తుర్కపల్లి మండలం గంధమల్లకు చెందిన రైతులు జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లిలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పశుగ్రాసం ట్రాక్టర్ పై తీసుకెళ్తున్నారు. బొందుగుల శివారు ప్రాంతంలో విద్యుత్ వైర్లు తగిలి గడ్డిలో మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ ట్రక్కు నుంచి గడ్డిని రోడ్డుపై పడేలా చేశాడు. దీంతో ఆ రోడడ్డు మార్గంలో గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.